

# నేడు జగన్ రాక

## పలు కార్యక్రమాలకు హాజరు

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖ రానున్నారు. ఉదయం గన్నవరం నుంచి 10.20 నిమిషాలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

అక్కడ నుంచి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో ఏపీ ఎస్ఇజెడ్‌లో ఏటిసి టైర్స్ ఏపీ ప్రైవేటు లిమిటెడ్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకొని అక్కడ నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు మర్రిపాలెంలో వున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నివాసానికి చేరుకుంటారు.

ఇటీవలే వివాహమైన వాసుపల్లి తనయుడు సూర్య, రాశి దంపతులను జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించి తిరిగి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 1.40 నిమిషాలకు విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి గన్నవరం బయలుదేరుతారు.

# వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

**సిటీ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా వేడుకలు-స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి-సంక్షేమం, అభివృద్ధి దిశగా సీఎం జగన్ సుపరిపాలన**

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని-కనుల విందు చేసిన పోలీస్ మార్చ్ ఆకట్టుకున్న శకటాల, విద్యార్థుల నృత్యాలు-శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి కైవసం చేసుకొన్న జీవీఎంసీ**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గుండెల నిండా దేశ భక్తిని నింపుకుని ప్రజలందరూ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ పార్టీ కార్యాలయాల్లోనూ జాతీయ జెండా రెపరెలాండి ప్రజా ప్రతినిధులు అధికారులు జెండా వందనం చేశారు. వందేమాతరం నినాదంతో దేశ భక్తి చాటారు. విశాఖ నగరంలో పోలీసులు కమిషనరేట్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం ఉదయం 75 సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని పతాకావిష్కరణ చేసి తన ప్రారంభోపన్యాసంతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాత ంత్ర్యం కోసం పోరాడిన మహానీయులు లక్ష్య సాధన కోసం పాటు పడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. స్వాతంత్ర్యపై సమరయోధులు త్యాగాలు మరులేవని వారిని ఆదర్శంగా తీసుకొని సంక్షేమ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆమె మిగతా11లో









# అమరవీరుల ఆశయ సాధనకు కంకణబద్ధులు కావాలి

**గిరి వీరుల త్యాగాలు మరువలేనివి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం**

**అల్లూరి జిల్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఇన్‌చార్జ్ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**





11లో



# పెందుర్తిలో మరో మహిళ హత్య

## అపార్ట్మెంట్ వాచ్‌మెన్లను టార్గెట్ చేస్తున్న హంతకులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ప్రశాంత విశాఖ నగరంలో వరుస హత్యలు కార ణంగా అశాంతి నెలకొంటుంది. ముఖ్యం గా పెం దుర్తిలో వరుస హత్యలు కలకలం రేపు తున్నాయి. హంతకులు అపా ర్టుమెం ట్లలో పనిచేసే వాచ్‌మెన్లను టార్గెట్ చేస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్నారు. వారం రోజుల క్రితం పెందుర్తిలోని ఓ అపార్మెంట్ పనిచేసే వృద్ధ దంపతులు మిగతా11లో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గంలో సోమవారం మువ్వన్నెల జెండా రెపరెపలాండింది. అన్ని మండల కేంద్రాలు, సచివాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాతం త్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో భవాని శంకర్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ జాతీయ పతాకాన్ని మిగతా11లో



## సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం జిల్లా కోర్టు ఎదుట సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ చేతులుమీదుగా ఈ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో కలిసి మావూరి వెంకటకుమారి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ సుంకర ఆదినారాయణకి పౌర సన్మానం

**మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్నాథ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు**






అల్లిపురం ఆగస్టు 15, ప్రభాతవార్త

పద్మశ్రీ వచ్చిన శుభ సందర్భంగా పద్మశ్రీ సుంకర ఆదినారాయణ కి రామటాకీస్ డా.బిఆర్ అంబేద్కర్ భవనంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో జరిగిన పౌర సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు విడదల రజిని, గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొని పద్మశ్రీ సుంకర ఆదినారాయణ ని సత్కరించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజులు పాల్గొన్నారు.

# 41 మంది ఖైదీలకు క్షమాభిక్ష



ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర ్భంగా రాష్ట్రంలోని వివిధ కారాగారాల నుంచి 195 మంది ఖైదీలకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించగా విశాఖ కేంద్ర కారాగారంనుండి 41 మంది సోమవారం విడుదలయ్యారు. ఈ మొత్తం విశాఖ ఖైదీలలో 40 మందిపురుషులు, ఒక మహిళ వున్నారు. రాష్ట్ర హూంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హారీష్ కుమార్ మిగతా11లో





## సెబ్ ఖాకీని తప్పించారా.!

**- గంజాయి కేసులో సెబ్ కానిస్టేబుల్ అరెస్ట్ ఏది?**

**- సామాన్యులైతే వదిలేస్తారా?**

**- గాజువాక పోలీసుల తీరుపై ఆరోపణలు**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఖాకీలయితే చట్ట వ్యతిరేక పనులు చేసే దర్జాగా దొరలా తిరగవచ్చేమో ! అదే సామ్యానులు చేస్తే మరుక్షణం కట కటాల్లోకి నెడతారు. ఇదెక్కడి నాయ్యమంటూ గాజువాక పోలీసుల తీరుపై ప్రజా సంఘాలు మిగతా11లో

# విశాఖ డెయిరీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ డెయిరీ వైస్ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త

మేలుజాతి పాడిపశువులు, రైతుకు గిట్టుబాటు ధర, నాణ్యమైన పాలు, పాలు పదార్థాలు అభివృద్ధి పథంలో నడుస్తున్న విశాఖ డెయిరీలో 75వ సంవత్సరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్ జెండా వందనం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మనమందరం ఈరోజు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ కొరకు ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారు. 1857 నుంచి 1947 వరకు పోరాడితే మన దేశానికి స్వాతంత్ర్యంవచ్చింది ముఖ్యంగా మహాత్మాగాంధీ భగత్ సింగ్, సుభాష్‌చంద్రబోష్, సర్దార్ వల్లబాయి పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు పోరాటం మరవలేనిది అదేవిధంగా ఈరోజు విశాఖ డెయిరీ కూడా పాల విప్లవం ద్వారా మంచి ప్రగతి సాధిస్తుంది దానికి మిగతా11లో





## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మాధవధార, ఆగస్టు 15 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. మోటారు వాహన తనిఖీదారులు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు, కార్యాలయ సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు.

## వైశాఖి స్పోర్ట్స్ పార్కు కమిటీ ఆధ్వర్యంలో జెండా పండుగ వేడుకలు

**మాధవధార, ఆగస్టు 15 ప్రభాతవార్త**



వైశాఖి స్పోర్ట్స్ పార్కు గాంధీ విగ్రహం వద్ద 76వ స్వాతంత్ర్య వేడుకలు వైశాఖి స్పోర్ట్స్ పార్కు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆవిష్కరించగా, కార్యదర్శి ఎస్.సూర్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నడకపోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సనపల వర ప్రసాద్ అధ్యక్షులు, బి.సూర్యనారాయణ కార్యదర్శి ఉపాధ్యక్షులు బోయపాటి శ్రీనివాసరావు, మారిచర్ల శాంతభూషణరావు, బి.టి. స్వామి, సంయుక్త కార్యదర్శి జె.కూర్మారావు, కోశాధికారి కార్యవర్గ సభ్యులు పల్లా చంద్రమౌళి, మల్లా రామకృష్ణ, పి.కనకరాజు, ఎంఎన్ఎల్ కాంతారావు వనితా వాకర్సు క్లబ్ సభ్యులు హాజరయ్యారు. కార్యదర్శి బి.సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

## సీతమ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మాధవధార, ఆగస్టు 15 ప్రభాతవార్త**

సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో సత్య డిగ్రీ, పీజీ కళాశాల, సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలల సంయుక్త అధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి. మన దేశం నుండి మేధో వలసలు ఎక్కు వైపోతున్నాయని, మేధావులు సాధ్యమైనంత మేర తమ మేధస్సును దేశ పురోగతికి ఉపయోగించటమే నిజమైన దేశభక్తి అని ప్రొఫెసర్ శాంతమ్మ అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి.శాంతమ్మ జాతీయ పతాకమెగర వేసిన తరువాత ప్రసంగిస్తూ, సంస్కృత భాషను అన్ని విద్యాసంస్థలు, యూనివర్శిటీలు ప్రాచుర్యంలోకి తేవడానికి తగిన కృషి చేయాలని, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాల ద్వారా మన మహర్షులు ప్రపంచానికి ఏంతో విజ్ఞానమును అందించారని అన్నారు. సామాజిక సేవ చేసిన మరుపల్లి గ్రామం రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ కుమారి మహంతి ఊహాగ్రేస్ ఏంజెల్‌ని, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు అయిన విజయనగరం జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.ఈశ్వర రావుని, విజయనగరం జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ సెక్రటరీ బి.వెంకటరావుని సన్మానించడం జరిగినది. ఈ వేడుకలో అన్నా నేహా థామస్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ పెరేడ్ వీక్షకులను అలరించింది. విద్యార్థుల ఉపన్యాసాలు వేడుకలకు తగ్గ స్పూర్తినందించాయి. ఈ వేడుకలలో సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, సీతమ్ ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.సాయి దేవమణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, కెప్టెన్ ఎం.సత్యవేణి, ఉభయ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపూజీ కళామందిరం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పి.ఎం.పాలెం, ఆగస్టు 15 ప్రభాతవార్త**



మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చంద్రంపాలెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా బాపూజీ కళామందిరంలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం మధురవాడ పంచాయతీ మాజీ సర్పంచ్ పిళ్లా లక్ష్మణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిళ్లా కృష్ణంనాయుడు, పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగుపిల్లి నాని, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు గ్రామ ముఖ్య సభ్యులు పిళ్లా సూరిబాబు, జగుపిల్లి అప్పారావు, పిళ్లా అప్పన్న, నాగోతి తాతారావు, దుక్క వరం, బొల్లు అప్పారావు, పోతిన కనకారావు, పిళ్లా రాము, పిళ్లా అప్పారావు, పిళ్లా నరేంద్ర, దుర్గాశి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పీఎంపాలెం, ఆగస్టు 15 ప్రభాతవార్త**

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లా కోప్లీ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం వ్యవస్థాపకులు బైపల్లి బాబురావు ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. బేపల్లి బాబూరావుని నాగోతు సూర్యప్రకాష్ శాలువా కప్పి సన్మానించారు. మల్లువలస జగదీశ్వర్‌ని గృహమునందు పౌరా సంక్షేమ సంఘ శాలువా కప్పి సన్మానం చేశారు. పవర్ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు వంట కుల శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, నాగే శ్వరరావు బి.పాపారావు, పోలిశెట్టిమోహన్ రావు, ప్రధానకార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, బాబ్జి, అప్పన్న, డా.రమేష్, తోట ఆశ, జగన్మోహన్‌రావు, పంది రాము, ఆశాజ్యోతి, వరలక్ష్మి, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండా వందనం

**యలమంచిలి, ఆగస్టు 15 ప్రభాతవార్త**



పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జెండా వందనం చేసి అనంతరం ఎండిఓ ఆఫీస్ తహశీల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయాల్లో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ భారతదేశంలో జన్మించడం ఒక అదృష్టం అన్నారు. ఎందరో త్యాగఫలమే ఇప్పుడు అనుభవిస్తున్నామని అందరం కలిసికట్టుగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి ఎంపీపీ గోవింద్ తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ టౌన్ ఎస్ఐ ఆమన్ రావు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దొర, ఎండిఓ సిబ్బంది తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది మున్సిపల్ శాఖ సిబ్బంది వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం



**పాడేరు ఆగస్టు 15 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పాడేరు బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పాంగి రాజరావు కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు రవి కుమార్ పెనుమాక, రాష్ట్ర గురించి మోర్చా ప్రధాన కార్యదర్శి కుడా కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా.రాఘవేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, పాడేరు మండల బీజేపీ అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు ఆనంతయ్య, వానపల్లి అబ్బులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పాడేరు, ఆగస్టు15,ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం కొట్నపల్లి పంచాయితీ పరిధిలో గల పెదగరువు గ్రామంలో ఏర్పాటు చేసిన భారతదేశ స్వాతంత్ర్యం వేడుకలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు, మండల జనరల్ సెక్రటరీ సూర్యకాంతం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, కొట్నపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పల్లసింగి కామేశ్వరరావు, వార్డు మెంబర్ వెంకట్, మాజీ ఎంపీటీసీ పాండోయి లక్ష్మయ్య, టీడీపి సీనియర్ నాయకులు కొండలరావు, చక్రపాణి, నారాయణ మూర్తి, ఆనందరావు, చంద్రమణి నాయుడు, సుబ్బారావు, కామేష్, హరి, చరణ్ నాయుడు తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**పాడేరు, ఆగస్టు15, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి కళాశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. రాజనీతి శాస్త్ర విభాగ్యపతి డాక్టర్ బి.రమేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర గురించి వివరంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ యువత శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందు ఉండాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకర్రావు పి.రమేష్ సీనియర్ అధ్యాపకులు ఏ మురళీధర్ రావు ఎస్ సాంబమూర్తి పి కోటేశ్వరరావు డాక్టర్ చంద్రకళ సి అనిత సీనియర్ అసిస్టెంట్ నూకరాజు మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం : కలెక్టర్



**పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

నూతన జిల్లా ఏర్పడిన తరువాత ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం మొట్టమొదటి జిల్లా కేంద్రంలో జరుపుకోవటం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కాంప్లెక్సు ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ జండా వందనం గావించి ప్రసంగించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు, డిఆర్ఓ బి దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం ఆగస్టు 15 ప్రభాతవార్త**



సి.బి.ఎం. కాంపౌండ్‌లో ఉన్న గురుస్థానం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా త్రీటౌన్ సి.ఐ.కె.రామారావు విచ్చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్, పిల్లలు, సిబ్బందితో కలిసి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ట్రాఫిక్ నిబంధనల అవగాహనపై 1కె ర్యాలీ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. స్కూల్ డైరెక్టర్ ఎస్.ఖాన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో గర్వంగా, దేశభక్తితో జరుపుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. త్రీటౌన్ ఎస్.ఐ.సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ గౌసియా బేగం, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**

బుచ్చిరాజు పాలెం 67వ వార్డులో గల డి.ఏ.వి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డా.టివిఎస్ఎల్ సత్యవాణి సభలో దేశభక్తి గేయాలను ఆలపిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాంతీయ సంచాలకులు ఎం.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ భారత పౌరుడు యొక్క బాధ్యతలను, నేడు వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ జెవిఎం గాయత్రి ఆజాది అమృత ఉత్సవం వంటి కార్యక్రమాలు పాఠశాల అమలు పరుస్తోందని తెలియజేశారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 15 ప్రభాతవార్త**



మండలంలో వివిధ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, పలు గిరిజన గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు నాయకులు మేధావులు స్వాతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు.

## సంపద సృష్టించిన వారికి స్వాతంత్ర ఫలాలు అందలేదు : సిఐటియు



**నర్సీపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**

స్వాతంత్ర వేడుకలు జరుగుతున్నా సంపద సృష్టించే వారికి నేటికీ స్వాతంత్ర ఉద్యమ ఫలాలు అందలేదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వరూపారాణి అన్నారు. నర్సీపట్నంలో సీపీయం ఆధ్వర్యంలో జరిగిన జనజాగారణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మిడ్డే మీల్స్ జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న, ఐద్వా డివిజన్ నాయకులు ఎల్.గౌరీ, సీపీయం నాయకులు డి. సత్తిబాబు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ వర్కర్స్, ముఠా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సీపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మాజీ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు చింతకాయలు అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అందరికీ స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాయల పద్మావతి చింతకాయల రాజేష్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకు పురస్కారాలు



**నర్సీపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**

భారత దేశ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచి నందుకు గాను నర్సీపట్నం సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ శ్రీమనికంట చందోలు, నర్సీపట్నం టౌన్ పిఎస్. నందు విధులు నిర్వర్తిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ డి.దివాకర్ యాదవ్ ఎఎస్ఐ పి.ఎర్రారావుకి సోమవారం అనకాపల్లిలో జరిగిన స్వతంత్ర దినోత్సవం కార్యక్రమం నందు ఇన్‌చార్జి మినిస్టర్ రాజన్న దొర, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి. చేతుల మీదుగా ప్రశంసా పత్రములు అందకోవడమైనదని ఎస్ఐ జి.గోవిందరావు తెలిపారు.

## బలపములో జెండా పండుగ

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 15 ప్రభాతవార్త**



ఒకప్పుడు ఈ స్తూపము దగ్గర ఆగస్టు 15కు నల్ల జెండాలు ఎగిరేవి కాని ఈ స్వాతంత్ర దినోత్సవం రోజున గిరిజనులు జెండాలు పట్టుకొని భారత్ మాతకు జై అనడము పెద్ద విశేషము. ఆ ఊరే బలపము... మావోయిస్టు ప్రాబల్యం కల ప్రాంతం.. మావోల రాజధాని బలపము ప్రాంతం అంటే అధికారులకు, పోలీసులకు ప్రజలకు, పెద్ద సవాల్.. ఆ ఊరు వెళ్లాలంటేనే భయము. ఇప్పుడు ప్రశాంతమైన వాతావరణంతో స్వాతంత్ర్యం జెండాలతో ఆప్రాంత గిరిజనులు జెండా పండుగ ఉత్సాహం కనపడుతుంది.



## క్రైమ్ బిల్డర్‌కు ఉత్తమ ప్రతిభ పురస్కారం

**నర్సీపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం దేశ పాత్రుని గ్రామంలో నిర్వహించిన బాడీ బిల్డర్ పోటీల్లో నర్సీపట్నం పోలీస్ సిబ్బంది క్రైమ్ బిల్డర్ శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రతిభ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా నర్సీపట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోవిందరావు పోలిస్ సిబ్బంది బిల్డర్ శీను ఘనంగా అభినందించారు.

## నర్సీపట్నంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త**



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తహశీల్దార్ సోమవారం కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. ఎంతోమంది త్యాగధనుల వలన సిద్ధించిన స్వాతంత్ర స్వేచ్ఛ వాయువులతో దేశ ప్రతిష్టను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిమీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమణ, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీ ఆధ్వర్యంలో రొట్టెల పంపిణీ

**అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త**

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ కార్యదర్శి కిల్లో సాయిరాం, తెలుగు యువ త నాయకులు కిల్లో శ్యాం, శెట్టి వినయ్, బాకా బాబురావు, మల్లేష్, గుండన్న,రమేష్, సీతారాం, తిరు పతిరావు తదితరులు ఏరియా ఆసుపత్రికి చేరుకొని రోగులను పరామర్శించి పాలు రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన సంఘం మండల నాయకుడు పొద్దు బాలదేవ్‌ను పరామర్శించారు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అరకులోయ ఆగస్టు 15 ప్రభాతవార్త**

అరకులోయ నియోజకవర్గం కేంద్రంలో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మిన్నంటాయి. దీనిలో భాగంగా అరకులోయలో ఎంపీడీవో, తహశీల్దార్, రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిసిసి, సివోహెచ్ స్కూల్‌ల్లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్యఅతిథిగా హాజరై భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రవ్వలగూడ పాఠశాలలో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకోగా, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెందును అక్కడి ఉపాధ్యాయులు పట్టాసి నారాయణ, జగ్జీవన్ రావు, రామ్మూర్తి, ఎం సుబ్బారావు ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా అరకులోయ స్పోర్ట్స్ స్కూల్లో ప్రిన్సిపాల్ పీవీఎస్ఎన్ మూర్తి, విద్యా కమిటీ చైర్మన్ దురియా విజయ రాణి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అరకులోయ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, సమర్ది రఘునాథ్, శెట్టి అప్పాలు, కే గాసి, కొర్రా రామారావు, పోలవరపు అప్పారావు, శ్రీను, ముఖీ సాంబయ్య, యాసీను, ఎల్బి భీమరాజు, కడలి శివ, మండి లక్ష్మి, దివ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజా రమేష్, ఎంపీటీసి దురియా ఆనంద్, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకురాలిగా కృష్ణకుమారికి ప్రశంసా పత్రం



**అరకులోయ ఆగస్టు 15 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ సేవకురాలిగా కె కృష్ణకుమారికి ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలను చేపడుతున్న కృష్ణకుమారి సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సేవకురాలిగా ప్రశంస పత్రాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

## సీఎం జగన్ పాలనలో జోరుగా గ్రామాభివృద్ధి : ఎమ్మెల్యే

**అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాభివృద్ధి యుద్ద ప్రాతిపదికన సాగుతుందని, గతంలో మునుపు ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సువర్ణ పాలన కొనసాగుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని గన్నెల, పెదలబుడు మేజర్ పంచాయితీ ప్రధాన కేంద్రాలలో సోమవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా అమలైన ఆర్థిక నిధులతో, నిర్మాణం పూర్తి చేసుకున్న సచివాలయ, అగ్రికల్చర్, ప్రొడ్యూస్ స్టోరేజ్ కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించారు. ఎంపీడీవో రాంబాబు, తహశీల్దార్ వేణుగోపాల్, సర్పంచులు బీబీ బొజ్జ, పెట్టేలి దాసుబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ పథకాలు కొనసాగిద్దాం : ఎమ్మెల్యే గొల్లబాబూరావు

**నక్కపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త**



అత్యంత ప్రతిష్టాత్మకంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విభాగాలకు చెందిన వారు అట్టహాసంగా నిర్వహించారు. ప్రధానంగా మండల కేంద్రంలోని ఉద్యోగులు ముందుగా ర్యాలీలు నిర్వహించారు. ఈ మేరకు జాతీయ పతాకాన్ని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో శాసన సభ్యులు గొల్లబాబూరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేటట్టు నిత్యం ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే గొల్లబాబూరావు పిలుపు నిచ్చారు. ముందుగా ఎండివో కార్యాలయం వద్ద జాతిపిత బాపూజీ, రాజ్యాంగ నిర్మాణ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మండలంలోని జాతీయ జెండాలను పోలీసు స్టేషన్ వద్ద హెచ్‌సి శ్రీనివాసరావు, నక్కపల్లి పంచాయితీ వద్ద ఉపసర్పంచ్ వీసం రాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ జిలానీ బేగం, ఆర్‌బికె సెంటర్ వద్ద ఎంపిపి రత్నం, కేజీబివి పాఠశాల, ఎండీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రత్నంలు ఎగురవేశారు. 30 పడకల ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే గ్లొబాబూరావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిఇలు ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎండీవో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదు, ఏపీవో ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ త్రివేణి, డా.రవికిరణ్, కార్యదర్శి పిపిపి రాజశేఖర్ ఆర్ఐ ప్రసాదు, ఎలక్షన్ డిటి తాతాచార్యులు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం ఎరిపల్లి నగేష్, రాజా రమేష్‌లు ఉన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం జరిగాయి. డిఎల్ పురం, జానకయ్యపేట, నక్కపల్లి ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేమగిరి నూకరాజు, బి.పుష్యరాగా, అప్పారావు కృష్ణమోహన్, రాగ లలితతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఉండగా విజేతలకు బహుమతులను అందజేశారు. రాజయ్యపేటలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ జెండాను ఆవిష్కరించారు.



## చీడికలో స్వాతంత్ర్య వేడుకలు

**నక్కపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

మండలంలోని గిరిజన గ్రామమైన చీడికలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓతోపాటు ఎంపీటీసీ పి.రమణ కార్యదర్శి అప్పలరాజు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



**నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, దృశ్యంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండివో దెందుకూరి సీతారామరాజు, జెడ్పీటీసీ గోసలకాసులమ్మలు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)**

శ్రీకాకుళం వార్త 25

మంగళవారం 16 ఆగస్టు 2022


## 150 అడుగుల త్రివర్ణంతో భారీ ర్యాలీ



**పాలకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
పాలకొండ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అతి వైభవంగా చేపట్టారు. సోమవారం ప్రధాని మోది పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాలకొండ నగరపంచాయతీ ఏలాం జంక్షన్ నుండి నగరపంచాయతీ కార్యాలయం వరకు 150 అడుగుల త్రివర్ణపతాకంతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీను ముందుగా ఎంఎల్సి పాలవలస విక్రాంత్ ప్రారంభించారు. అనంతరం పాలకొండ నగరపంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంఎల్సి జెండాను ఆవిష్కరించి భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చిన తీరు, ప్రాణాలు అర్పించిన మహనీయులను అందరూ స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ యందవ రాధాకుమారి, వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, కౌన్సిలర్లు వెలమల మన్మథరావు, తుమ్మగుంట శంకరరావు, కిల్లారి మోహనరావు, నీలాపు శ్రీనివాస రావు, కడగల వెంకటరమణ, కొంచాడ అరుణ్‌కుమార్, కమిషనర్ నడిపేన రామారావు, పలు సచివాలయాల సిబ్బంది, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఎల్సి బహుమతి ప్రదానం చేశారు. అలాగే పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాపండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ కె.హేమలత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డొంక త్రినాధులు, తహశిల్దార్ కార్యాలయంలో ఉపతహశిల్దార్ బి.బుచ్చిబాబులు జెండాను ఆవిష్కరించారు.

## ఇచ్ఛాపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఇచ్ఛాపురంలో వాడవాడలా ఘనంగా 75వ వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లావణ్య జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి బోర పుష్ప జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎబ్రాన్ మిషన్ స్కూల్ 40మీటర్ల పొడవైన జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించి ఆకట్టుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య 16వ వార్డు పరిధిలోని లాలాపేట స్కూల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎల్ఐసి బ్రాంచ్ వద్ద బ్రాంచ్ మేనేజర్ ఎంఎస్.మూర్తి జాతీయ జెండా ఆవిష్కరించారు. వి.కె.పేట స్టేట్‌బ్యాంక్ బ్రాంచ్ వద్ద చీఫ్ మేనేజర్ ప్రదీప్‌కుమార్ మహంతి జాతీయ జెండా ఆవిష్కరించారు. రవీంద్రభారతి స్కూల్‌లో డాక్టర్ దేవేంద్రరెడ్డి జాతీయజెండా ఆవిష్కరించారు. స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. బెల్లుపడ మున్సిపల్ పాఠశాల వద్ద చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో తహశీల్దార్ లావణ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. రోటరీ హాలు వద్ద రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. 20 వార్డు రత్తకన్న వినాయక విద్యానికేతన్‌లో కౌన్సిలర్ ఆదిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

## ఉత్తమ సేవలందించిన అధికారికి ప్రశంసాపత్రం



**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు శ్రీకాకుళం అసిస్టెంట్ కమిషనర్(స్టేట్ ట్యాక్స్)గా పనిచేస్తున్న గొలివి రాణీమోహన్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. అజాదీకా అమృత్ మహోత్సవ్ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రం పొందారు. రాష్ట్ర పన్నులశాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తూ నీతి నిజాయితీకి మారుపేరుగా గుర్తింపు పొందారు. విధి నిర్వహణలో విశేషసేవలకు గాను ఈమెకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించడం పట్ల తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సంతకవిటి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
సంతకవిటి మండలంలో గల ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం జిల్లా వైస్ చైర్మన్ జగన్‌బాబు జెండా ఎగురవేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే కృష్ణలంక పంచాయతీ శ్రీహరినాయుడు పేట గ్రామంలో గల నీలకోనేరు దగ్గరు జెండా అపహరించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా కోనేరుకు మెట్లు కట్టించడం జరిగింది. ఉపాధిహామీ పథకం ద్వారా 8,56,000లు నిధులు రావడం జరిగింది.

## ఊరూ వాడల్లో ఘనంగా జెండా పండగ



**కొత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
మండలంలోని ఊరూ, వాడ తారతమ్యం లేకుండా ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పంద్రాగస్టు వజ్రోత్సవ సంబరాల సందర్భంగా స్థానిక మండల పరి షత్ తహశీల్దార్ శాఖా గ్రంథాలయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాల, పోలీస్ సర్కిల్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిరమండలం ఎఎంసి చైర్‌పర్సన్ గోగుల మాధవి, కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, వైస్ ఎంపిపి ఎల్.తులసీ వరప్రసాదరావు, కొత్తూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ పడాల కృష్ణవేణి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు, డెప్యూటీ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ, ఇఓపిఆర్‌డి కె.కృష్ణారావు, సిఐ ఎస్.సూర్యచంద్రమౌళి, ఎస్సై ఎం.గోవింద, ఐకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మ, జెడ్పీటిసి కామక భాగ్యలక్ష్మి, జిహెచ్ఎస్ హెచ్ఎంబి శ్రీధర్, ఎఎస్ఓ పి.బాలరాజు, జిహెచ్ఎస్ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వి.శ్రీనివాసరావు, వైకాపా నాయకులు గోగుల వరప్రసాద్‌నాయుడు, పడాల లక్ష్మణరావు, గండివలస ఆనందరావు, రేగేటి కన్నయ్యస్వామి, పడాల వెంకటకృష్ణ, పిన్నింటి రామారావు నాయుడు, ఎడ్ల గోవిందరావు, తెదేపా నేత తొంపల తిరుపతిరావులతో పాటు సచివాలయ కార్యదర్శులు, విఆర్వోలు మండల పరిషత్ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంజీఆర్



**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
పాతపట్నం మండలంలో ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే తామర, పెద్దసీది, రొంపివలస, ఆర్.ఎల్.పురం, కొరసవాడ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరియు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గాను 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## మువ్వన్నెల జెండా ఎగుర వేసిన మంత్రి డాక్టర్ అప్పలరాజు



**పలాస, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
కాకినాడ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం జరిగిన ఇండిపెండెన్స్‌డే వేడుకల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజాప్రతినిధులు, అధికార, అనధికార ప్రముఖులు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందజేయాలి



**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యమని, ఆ స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. తన కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి అమరవీరుల పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు.

## ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలు





**సంతబొమ్మాళి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా మండలంలోని ప్రతి ఊరులో జాతీయ జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపిపి మేరుగు రాజేశ్వరి ఎగురవేశారు. హెచ్ఎన్.పేట వైసిపి కార్యాలయంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చలమయ్య, సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మధుసూదనరావు, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి జాతీయ పతాకాలను ఎగురవేశారు. అలాగే సంతబొమ్మాళి బస్టాండ్ వద్ద, నౌపడ కార్యాలయం వద్ద తెదేపా శ్రేణులు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుపుకు న్నారు. మండలంలోని గ్రామసచివాలయంలు, పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వీరఘట్టం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు పతాకావిష్కరణ గావించగా ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జె.మాధవి జెండాను ఎగురవేయగా ఉపతహశీల్దార్ సూర్యారావు, ఆర్ఐలు ప్రసాదరావు, కృష్ణారావు, సర్వేయర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం.హరికృష్ణ, ఉపాధిహామీ కార్యాలయంలో ఎపిఓ జిసత్యంనాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి పతాకావిష్కరణ గావించారు. ప్రగతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ వుదయాన దుర్గారావు పతాకావిష్కరణ గావించగా ప్రిన్సిపాల్ శంభాన శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా తిరంగా పండగ

**కంచిలి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆనందంలో మునిగి తేలారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు జెండా ఎగురవేయాలనే ఉత్సాహం చూపించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. మండల కార్యాలయం వద్ద ఎంపిపి పైల దేవదాసురెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సత్యవతి, చొట్రాయిపురం స్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయులు మడ్డు తిరుపతిరావు, కంచిలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

## ఘనంగా జలుమూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జలుమూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆగస్టు 15 సందర్భంగా తహశీల్దార్ బి.సత్యం ఆధ్వర్యంలో జెడ్పీటిసి మెండ విజయశాంతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పారినాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వివి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిపి వానగోపి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిపి వాన గోపి, వైసిపి నాయకులు మెండ రాంబాబు, ధర్మాన జగన్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఎంతో మంది సమరయోధుల త్యాగాల ఫలముగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అంటూ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, కె.నాగరత్నం, ఎంపిటిసి ప్రతి నిధి పొన్నాన విజయకుమార్, అధికారులు ఎఓ కె.సురేష్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి దామోదర రావు, ఎంఇఓ బమ్మిడి మాధవరావు, సిఆర్‌పి వైకుంఠరావు, సచివాలయ సిబ్బంది, మద్య హరీష్, ఆర్ఐ సతీష్, ఎమ్మార్వో, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పలువురికి అవార్డులు



**వీరఘట్టం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న పలువురికి అవార్డులు లభించాయి. వీరికి సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర హోంశాఖామంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పి వేదాంత్‌కుమార్‌నాయుడు చేతుల మీదుగా అందజేశారు. వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పని చేస్తున్న బి.శ్రీలక్ష్మి, కత్తుల కవిటి విఆర్‌ఓ శ్రీనివాసరావు, 108లో ని చేస్తున్న పైలెట్ లావేటి చంద్రం, ఇఎంటి వారణాశి రారాజు ఈ అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అలాగే స్థానిక బాలికోన్నత పాఠశాలకు చెందిన కారు అమూల్య డిబేట్ పోటీలో జిల్లాలో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుని బహుమతులను అందుకుంది. వీరిని మండలస్థాయి అధికారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఎందరో మహానుభావుల పుణ్యఫలమే స్వాతంత్ర్యం



**పాలకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఎందరో మహానుభావులు, మరెందరో త్యాగమూర్తులు పుణ్యఫలమే మనకు ఈ స్వాతంత్ర్యమని పాలకొండ జూనియర్ సివిల్ జడ్జ్ ఎ.విజయ్‌రాజ్ కుమార్ పేర్కొన్నారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో విజయ్‌రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. భారతదేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు రౌతు సత్యన్నారాయణ, సీనియర్ న్యాయవాదులు సామంతుల దామోదరరావు, ఉత్తరావల్లి మురళీమోహనరావు, కర్నేన అప్పలనాయుడు, బలగ నరసింహారావు, కర్రా రవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఔనిత్యం మన ధ్యేయం కావాలి



**కవిటి, ఆగస్టు15 ప్రభాతవార్త :**
దేశ ఔనిత్యం మన ధ్యేయం కావాలంటూ కవిటి ఎంపిపి కడియాల పద్మప్రకాష్ అన్నారు. ఈమేరకు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు వాడవాడలా ఘనంగా ఎంతో అంగరంగ వైభోగంగా జరిగాయి. కవిటిమండలంలో ప్రగడపుట్టుగ ప్రాథమిక పాఠశాలనందు ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ జాతీయజెండాను ఎగురవేయగా కవిటి పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, స్థానిక ఉషోదయ సంఘం భవనంవద్ద గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, పోలీసుస్టేషను వద్ద ఎస్ఐ కె రాము, మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాల వద్ద ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌లు జాతీయపతాకాన్ని ఎగురవేసారు.

## ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



**కోటబొమ్మాళి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్యమని ఎంపిపి రోణంకి ఉమా అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ ఆవరణలో జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచిపోయాయని ఈ శుభసందర్భంగా దేశమంతటా వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. అలాగే మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సచివాలయం వద్ద సర్పంచ్ కాళ్ల సంజీవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## అమరుల త్యాగాలను స్మరించాలి

**ఆమదాలవలస, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన ఉద్యమ వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి, చింతాడ స్వాతి అన్నారు. కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి, ఎజిపి సీపాన గోవిందరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కింతలి త్రినాధరావు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**సంతబొమ్మాళి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
మండల కేంద్రం సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని మరువాడ సర్పంచ్ ప్రతినిధి, సామాజిక కార్యకర్త సూరాడ దాసురాజు ఏర్పాటు చేశారు. గత ఏడాది కూడా దాసురాజు పోలీస్‌స్టేషన్ ఆవరణలో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, విగ్రహదాత దాసురాజుని ఎస్సై మధుసూదనరావు సిబ్బంది పూలమాలలతో సత్కరించారు.



## రెపరెపలాడిన త్రివర్ణం

**మెళియాపుట్టి, ఆగస్టు 15 ప్రభాతవార్త**
మండలంలో పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. 76వ దినోత్సవం సందర్భంగా మండలంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ ఉదయ్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.సరోజిని, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై టి.రాజేష్ అదే విధంగా పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, సచివాలయ ఆవరణలలో జాతీయపతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

### లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి



**జలుమూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
మండలంలోని వంశధార నది లోతట్టు పరివాహక ప్రాంతాలు అయిన అచ్యుతాపురం, కొమనాపల్లి, అంధవరం, యాతపేట, పర్లాం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో బి.సత్యం తెలిపారు. ఆ ప్రాంతాల్లో సోమవారం పర్యటించి ఆయా ప్రాంతాల్లో ప్రజలకు తగు సూచనలు ఇచ్చారు. నీటి ప్రవాహం మరింత అధికంగా రాత్రికి పెరగవచ్చునని ఎవరూ నదిలోకి దిగవద్దని తెలిపారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు



**కవిటి, ఆగస్టు15 ప్రభాతవార్త :**
కవిటి ఎంపిపి కడియాల పద్మ జన్మదిన వేడుకులు సోమవారంనాడు ఘనంగా జరిగాయి. సోమవారం మండలపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఎంపిపి శ్రీమతి కడియాల పద్మను ప్రజాప్రతినిధులు అధికారులు జన్మదిన వేడుకులు సందర్భముగా పుష్ప గుచ్ఛంలు ఇచ్చి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రీన్ అండ్ బ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు, మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్ సమక్షంలో జన్మదిన కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విజయనగరం వార్త
మంగళవారం, 16 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## అంబరాన్ని అంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**పార్వతీపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** జిల్లాలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా ఆవిర్భావం అనంతరం మొదటి స్వాతంత్ర్యవేడుకలు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి తానేటి వనిత ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పేరేడ్ కమాండర్ డి.ఎస్.పి ఎ.సుభాష్ నేతృత్వంలో బ్యాండ్ కమాండర్ ఎం. మల్లేశ్వరరావు, ఆర్.ఐ.కె.శ్రీరాములు, ఆర్.ఎస్.ఐలు బి.ప్రసాద్, విజయ్‌కుమార్‌లతో 53 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు. దిశ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, పశుసంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణం, గిరిజన సంక్షేమశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అగ్నిమాపక విపత్తుల నిర్వహణశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీరాజ్‌శాఖలు తమ శాఖల ప్రగతి తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించారు. సమాచార, పౌరసంబంధాలశాఖ, వ్యవసాయ, ఉద్యా, మత్స్యశాఖలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గిరిజన సంక్షేమశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, గృహనిర్మాణ సంస్థలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేశాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్‌శాఖలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. టి.ఆర్.ఎం.ఎం, పాఠశాల విద్యార్థులు, ఉలిపిరి గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, జోగిపేట కెజిబివి విద్యార్థులు, కొమరాడ మండలం పెదకేర్జిల గిరిజన ఉన్నత పాఠశాల విద్యార్థులు, కొమరాడ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యార్థులు చక్కటి సాంస్కృతిక, పిరిమిడ్ ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నాయి. అలాగే ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యేలు పాలవలస విక్రాంత్, అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా అధికారులు, విద్యార్థులు, ఎన్.సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగింది. తొలుత ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి చల్ల చలం నాయుడు, తహశీల్దార్ కార్యాలయం వద్ద జడ్పీటీసీ రాపాక సూర్య ప్రకాశరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రధి పతకాన్ని ఎగురవేశారు. అలాగే బొండపల్లి, దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైఎస్ ఎంపిపిలు మీసాల సరోజని, గొండేల ఈశ్వరరావులు త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఎం.కొత్తవలస, గరుడబిల్లి, గిట్టుపల్లి, బి.రాజేరు, అబంటివలస, బొండపల్లి, రాచకిండాం, కొండకిండాం, బొడసింగిపేట, కెరటాం, చినతామారపల్లి, నెలివాడ తదితర గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎ.వేదవతి, హెచ్‌డిటి ఆర్.శంకరరావు, ఇఒపిఆర్‌డి సుగుణకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**గరివిడి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర్య దినోత్సవ సోమవారం గరివిడిలో ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. గరివిడి తహశీల్దార్, మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మీసాల విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకాడ శ్రీను, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు పాల్గొన్నారు. గరివిడి తహశీల్దార్ టి.గోవింద్‌కి ఉత్తమ తహశీల్దార్ అవార్డు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సమక్షంలో ప్రదానం చేశారు. శ్రీరాం నగర్ ఎస్.ఆర్.జె ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల వద్ద ఫేకర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.కె.షరాఫ్, జెండాను ఆవిష్కరించారు. ఎన్.సి.సి క్యాడెట్ల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీరాం విద్యాపీఠ్ ఉపాధ్యక్షులు అర్నివ్ సరాఫ్, స్త్రీశిశు సంక్షేమ కేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రమీలాషరాఫ్, ఫేకర్ సిఇ ఎం.ఎస్.ఎన్.శర్మ, విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు పాల్గొన్నారు. అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువాజయప్రకాష్ జెండా ఎగురవేగయా పరిపాలనాధికారి అనిల్ తదితరులు ఉన్నారు. గరివిడి పశువైద్య కళాశల, పశువైద్య పాలిటెక్నిక్ కళాశాల, పశుగణ క్షేత్రం వద్ద కళాశాల డీన్ ప్రొఫెసర్ వి.చంగల్వ రాయులు జెండా ఆవిష్కరించారు. అలాగే పలు ప్రాంతాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది.

## అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం



**గజపతినగరం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని వాడవాడల ఘనంగా జరిగాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన జెండా పండగలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పతకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం అని అభివర్ణించారు. అలాగే వైకాపా పార్టీ కార్యాలయం వద్ద కూడా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య జెండా ఎగుర వేశారు. మాజీ మంత్రి పడాల అరుణ తన స్వగృహం వద్ద జెండా ఎగురవేయగా, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు టిడిపి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పతాకావిష్కరణ చేశారు. ఎఎంసి కార్యాలయం వద్ద చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు జెండా ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక జెండా ఎగురవేయగా, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, ఎంపిడిఒ కె.కిశోర్‌కమార్, తహశీల్దార్ మరడాన అరుణకుమారి, అలాగే ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల వద్ద సర్కిల్ పోలీస్‌స్టేషన్ వద్ద, మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల వద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి పతాకావిష్కరణ చేశారు.

## అంబరాన్ని తాకిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తవలస, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిందాల్ స్టెయిన్ లెస్ కంపెనీ యూనిట్ హెడ్ దినేష్ శర్మ, డిజిఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయా ప్రదానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించగా, సచివాలయాలను, ప్రభుత్వ కార్యాలయంను స్థానిక పోలీస్‌స్టేషన్ సి.ఐ బాల సూర్యారావు, తహశీల్దార్ కార్యాలయంలోను, మేజిస్ట్రేట్ కార్యాలయంలోను పిహెచ్‌సి ఆరోగ్యకేంద్రాలోను, ఎంపిపి గోపమ్మ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే టిడిపి కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రామావు, జిందాల్ భారతి విద్యామందిర్ వద్ద ప్రిన్సిపాల్, పి.వి.విశ్వనాథం, ప్రైవేటు పాఠశాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## ఏజెన్సీలో రెపరెపలాడిన జాతీయ జెండాలు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సంస్థల్లోని ఆయాశాఖల అధికారులు మూడు రంగుల జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో కళాశాలలోని ఆయా పాఠశాలల హెచ్.ఎంలు, ప్రిన్సిపాల్‌లు త్రివర్ణ జెండాను ఆవిష్కరించారు. మండలంలో గల అన్ని గ్రామ సచివాలయల ఆవరణలో ఆయా గ్రామ సర్పంచ్‌లు జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రోజులుగా ఆయా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల, పాటల, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతలను అందజేశారు. అలాగే స్థానిక ఎంపిడిఒ సాల్మన్‌రాజుకు, వ్యవసాయశాఖాధికారి షణ్ముక్‌రాజుకు సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి టి.వనిత చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అదికారులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ ఎం.రాధి, వైస్‌ఎంపిపిలు ఎన్.శేఖర్, లక్ష్మణ్‌రావులు అబినందనలు వ్యక్తం చేశారు.

## ఐక్యమత్యంగా ఉందాం



**శృంగవరపుకోట, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఎస్.కోట మండలంలో అత్యంత ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జెండాను ఎగుర వేసి అనంతరం వందనం సమర్పించారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కడుబండి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు మాట్లాడుతూ మన మందరం ఐకమత్యంగా ఉండాలని సోదరభావంతో మెలగాలని, దేవ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఎస్.కోట పోలీస్‌స్టేషన్ నుంచి దేవిబొమ్మ జంక్షన్ వరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సారథ్యంలో ఐదు వందల మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. ఇంకా ఎక్సైజ్, మున్సిప్ కోర్టు, పోలీస్‌స్టేషన్, రిజిస్టర్‌లు, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు పాఠశాలల వరలక్ష్మి, నారాయణ, శ్రీగౌరీవిద్యానికేతన్ తదితర కళాశాలు వద్ద స్వాంత్ర్య దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. కిల్లంపాలెం నవోదయ విద్యాలయంలో అలాగే పలు పంచాయతీ కార్యాలయాలు వద్ద ఈ వేడుకులు ఘనంగా జరిగాయి.

## వాడవాడలా పెల్లుబికిన దేశభక్తి



**వేపాడ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు వాడవాడలా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు జాతీయ జెండాలను సమకూర్చి వలంటీర్ల ద్వారా పంపిణీ చేయగా ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణంరాజు, ఉప తహశీల్దార్ సన్యాసినాయుడు ఆదవరయాలోను, ఎంపిడిఒ ఆఫీస్ వద్ద ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్. అప్పారావు, ఎంపిడిఒ పట్నాయక్‌ల ఆద్వర్యంలోను, వల్లంపూడి పోలీస్‌స్టేషన్లో ఎస్.ఐ కె.రాజేష్ సారథ్యంలోనూ జెండాలను ఎగురవేశారు. జెండా వందనం కార్యక్రమాలలో దేశభక్తి పెల్లుబికింది. అలాగే మోడల్ స్కూల్లో చైర్మన్ బి.సన్యాసిరావు సారథ్యంలో జెండా వందనం జరగగా జిల్లాలోని పెరుమాలి ఆదర్శ పాఠశాలను టెన్త్ పరీక్షల ఫలితాలలో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావును సన్మానించి ఘనంగా సత్కరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు స్వాతంత్ర్యం విపులంగా వివరించి మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పరితోషికాలు పంపిణీ



**మెరకముడిదాం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని వాడవాడలా మువ్వె న్నల జెండా రెపరెపలాడింది. అలాగే మండలంలోని గరుగుబిల్లి ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన విశ్రాంత ఐజి. సి.ఎస్.నాయుడు జ్ఞాపకార్థం పదోతరగతిలో ఈ ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషిక ఎంపిటిసి చిరంజీవి నాయుడు చేతుల మీదుగా అందజేశారు. పదోతరగతి 563 మార్కులు సాధించిన ఆవాల శివు మూడు వేలు అదేవిధంగా 560 మార్కులు సాధించిన రౌతు పవన్‌కుమార్‌కు 2500 అందజేశారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వెన్నల జెండా



**పాచిపెంట, ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పాచిపెంట తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం తహశీల్దార్ శేఖర్ ఆధ్వ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ మూర్తులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఆర్పించి భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయులకు జోహార్లు పలికారు. మండల కేంద్రంలో గల గిరిజన మినీ గుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బి.ప్రమీల జెండా ఆవిష్కరించరాఉ. అలాగే చిన్న బజారు సెంటర్లో ఎఎంసి డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. బి.సి కాలనీలో మాజీ మండల ఉపాధ్యక్షుడు గౌరీశ్వరరావు, మండల ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, వైఎస్సార్ పార్టీ నాయకుల ఎం.మధు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కొత్తవలస పాఠశాలలో సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు జెండా ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాలలతో పాటు గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పలు చోట్ల జడ్పీ వైస్ చైర్మన్ కొత్ర జనిన సింహాచలం పాల్గొన్నారు.

## నవజీవన్‌లో వేడుకగా జెండా ఆవిష్కరణ



**సాలూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ జీజే కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్‌లో సోమవారం ఉదయం 75 సాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆశ్రమం ఆర్గనైజర్ సి.హెచ్.చిన్నమ్మలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైకాపా జిల్లా నాయకులు జరజాపు సూరిబాబు అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. నవజన్ పూర్ చిడ్రన్స్ ట్రస్టు ఐ.ఆర్.డి ఎస్.ఎన్టీఒ చిక్కాల స్వాతిశ్రీ విద్యార్థిని, విద్యార్థులు నవజీవన్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పురోభివృద్ధికి కృషి చేద్దాం : ఇన్‌ఛార్జి మంత్రి



**విజయనగరం (ప్రభాత వార్త) :** 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. జిల్లాను అన్ని రంగాల్లో పురోభివృద్ధి దిశగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాల అమలును వివరించారు. శాంతిపావురాలను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని తెలియజేస్తూ శకటాల ప్రదర్శన నిర్వహించాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందించిన జిల్లా అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ ఇన్‌ఛార్జి మంత్రి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, బడ్డుకొండ అప్పలనాయుడు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన, పలువురు న్యాయమూర్తులు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ సూర్యకళ, పలువురు జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలిపల్లిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి ఘనంగా క్షీరాభిషేకం



**విజయనగరం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహానికి సోమవారం క్షీరాభిషేకం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్ఎ పతివాడ నారాయణస్వామినాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆయన జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులుతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి హాజరైన సుమారు 5 వేల మంది కార్యకర్తలు, అభిమానులకు కర్రోతు సోదరులు అన్నసమారాధన కార్యక్రమం పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కర్రోతు బంగార్రాజు, కర్రోతు సత్యనారాయణలతో పాటు మాజీ ఎంఎల్ఎ పతివాడ నారాయణస్వామి నాయుడు, పతివాడ తమ్మినాయుడు, సువ్వాడ రవిశేఖర్, పతివాడ అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పతివాడ అప్పలనారాయణ, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, ఆకిరి ప్రసాదరావు, మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు, బయిరెడ్డి లీలావతి, బొంతు వెంకటరమణ, నల్లం శ్రీనివాసరావు, తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**విజయనగరం (ప్రభాత వార్త) :** కృష్ణంరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రంగరాజు, బుగత అశోక్ అన్నారు. సోమవారం సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దివంగత వి.కృష్ణంరాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగ కార్మిక వర్గ హక్కుల సాధన కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జె.కామేష్, దల్లై శ్రీను, తుపాకుల శ్రీను, చిరంజీవి, కళ్యాణ శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేత



**దత్తిరాజేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండల కార్యాలయ భవన ఆవరణలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంరత్య వచ్చి 75 ఏళ్లు గుడుస్తున్నా సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో జరుగుతున్న అజాద్‌కా అమృత మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మరోసారి దేశభక్తిని చాటి చెప్పారని ఎందరో మహానుబావుల ఉద్యమ స్పూర్తితో సాధించరన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్లార్ రమణమ్మ ఆధ్వర్యంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ఎంపిపి జడ్పీటీసీ ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యలయంలో వైస్ ఎంపిపిలు బమిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, మండల వైఎస్ఆర్ పార్టీ అద్యక్షులు కడుపుని రమేష్‌నాయుడు, పిఎసిఎస్ అద్యక్షులు సుమల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, మంత్రి క్రాంతి కుమార్, దన్నాన త్రినాథరావు, దత్తి చిరంజీవి, మజ్జి అప్పలనాయుడు, ఎపిఎం అచ్యుతరావు, ఎపిఒ అప్పలనాయుడు, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, ప్రాథమిక వైద్యాధికారి ఆనంద్‌కుమార్, పలు శాఖాధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**మెంటాడ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని 75వ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రెడ్డి సన్యాసి నాయుడు, మెంటాడ సచివాలయ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు, మెంటాడ స్పెషల్ పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ టి.చౌడులు జాతీయ జెండాను ఎగురవేవారు. అలాగే పోరాం సచివాలయంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు లెంక సన్యాసప్పలనాయుడు మువ్వెన్నల జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పాండ్రంకి త్రివిక్రమరావు, ఎటిఎం దేవుడుబాబు, ఎపిఒ ఆర్.సారనాత్, హౌసింగ్ ఎఇ డేవిడ్ ప్రసన్నకుమార్‌లతో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

